


శ్రమకు తగిన వేతనం ఇవ్వాలి


ప్రజాపక్షం


జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 10 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 6


# ఉసిరిలే వర్రె వాగుపై బ్రిడ్జి నిర్మాణం

### సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ఏశాల డిమాండ్




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** భువనగిరి మండలం లోని బస్వాపురం గ్రామం నుండి భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారి ఉసిరిలే వర్రె వాగు పై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం బస్వాపురం గ్రామపం చాయతీ కార్యాలయం ముందు ప్రజలచే సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్వాపురం గ్రామానికి సమీపంలో ఉన్న ఉసిరిలే వర్రె వాగును భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 25 సంవత్సరాల క్రితం గెలిచిన మండల ప్రాదేశిక సభ్యులు ఏషాల అశోక్ పూర్తిస్థా యిలో పునర్నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. సంవత్సరం క్రితం వాగుపై పెద్ద రంధ్రం పడిన పట్టిం చుకున్న నాథుడు లేడని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం బస్వాపురం రిజర్వాయర్ నుండి నీళ్లు విడిచిపె ట్టడంతో ఇట్టి వాగుపై నుండి నీరు వెళ్లడంతో రాకపో కలు నిలిచి పోయినాయని అన్నారు. వర్షాకాలంలో పెద్ద వర్షం పడితే నీళ్లు పైకి రావడంతో ప్రయాణికు లకు అలాగే వ్యవసాయ పొలాల దగ్గరికి వెళ్లే రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. భువనగిరికి వెళ్లే ప్రధాన రహదారి వాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం సంబంధిత అధికారులు ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ చూపి బ్రిడ్జి నిర్మాణం కోసం డబ్బులు కేటా యించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఉడత రాఘవులు శాఖ కార్యదర్శి చిక్క బిక్షపతి మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ వార్డ్ మెంబర్ రాసాల కృష్ణ గ్రామ ప్రజలు పులి లక్ష్మీ నరసయ్య మద్ది వెంకటేశం హరిలాల్ రాంపల్లి సత్తయ్య రాసాల శ్రీశైలం ఉడుత రామచంద్రయ్య మచ్చ శ్రీను రాసాల బుచ్చయ్య కస్తూరి సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

## కుల మత భేదాలు లేకుండా సోదరులుగా రెడ్డివర్గం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** కులమత బేధాలు లేకుండా సోదరులుగా మెలుగుతూ అందరితో కలిసిపోయే గుణం ఉన్న రెడ్డి సామాజిక వర్గాలకు సమాజంలో ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని మండల రెడ్డి సంఘం నాయకులు అన్నారు. ఇటీవల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వరంగల్ సభలో రెడ్డి నాయకులను ఉద్దేశించి అను చిత వ్యాఖ్యలు చేసిన తీరును నిరసిస్తూ ఆదివారం పోచంపల్లి పట్ట ణంలో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రెడ్డిలను టార్గెట్టుగా చేసుకుని చేసిన దూషణ మాటలను వెంటనే ఉపసమహరించుకొని క్షమాపణ డిమాండ్ చేశారు. కులాల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంగం అధ్యక్షులు రామసాని చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నోముల నాగి రెడ్డి, ఏనుగు సంజీవ రెడ్డి, సహాయ కార్యదర్శి కోమిరెల్లి శేఖర్ రెడ్డి, కోశాధికారి కేసరం కొండల్ రెడ్డి, మరియు కందాడి భూపాల్ రెడ్డి, సామల మల్లారెడ్డి, ఏనుగు కిషన్ రెడ్డి, బొక్క బాల్ రెడ్డి, సామల రాజిరెడ్డి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, నోముల బస్వారెడ్డి రామిడి పాండు రెడ్డి, సామల సుధాకర్ రెడ్డి, రామిడి యాదిరెడ్డి, పిట్ట శ్రీని వాస్ రెడ్డి,నద్దిపల్లి నవీన్ రెడ్డి, నర్సింహా రెడ్డి, సుదీర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి, సత్తిరెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థి భరత్ చంద్ర కుటుంబానికి అండగా ఉంటా..




**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** నిరుపేద కుటుంబం కావడంతో చదు వుకోడానికి తీవ్ర ఇబ్బం దులు పడుతూ ఆర్థిక సమ స్యలతో సతమతమవుతున్న విద్యార్థి భరత్ చంద్ర కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని గుడిమ ల్కాపురం మాజీ ఎంపిటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. విద్యార్థి భరత్ చంద్ర కుటుంబ సభ్యులను ఆయన ఆదివారం కలిసి వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. భరత్ చంద్ర స్కూల్ కి వెళ్లడానికి నూతన సైకిల్ అదే విధంగా రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏ సిఎస్ చైర్మన్ గడ్డం మురలీధర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కడ్తాల కిషన్, మాజీ ఉప సర్పంచ్ పొలెం వీరేష్ గౌడ్, మురుదొడ్డి శ్రీనివాస్, సిరిపంగి శంకర్ పాల్గొన్నారు.

## గంగుల ఆశీర్వాదం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన యువజన నాయకుడు గర్దాస్ వేణు కుమారుడి నామకరణం మహోత్సవ కా ర్యక్రమం తన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై చిన్నారిని ఆశీర్వదిం చారు. వారి వెంట మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సయ్య, వలిగొండ రా మన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేశం, పున్నా జగన్మోహన్, బత్తుల కృష్ణ, గోదాసు పృధ్వీ, రామిని రమేష్, ఎండి.అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.






## పుస్తకాలు ఆవిష్కరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** శ్రీ వాసవి మాత అనుగ్రహంతో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని, ఆర్యవైశ్యుల ఐక్యత కోసం ఓం శ్రీ వాసవి కోటి లిఖిత జపయజ్ఞంను తలపెట్టినట్లు శ్రీ వాసవి మాత సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఈగ దయాకర్ గుప్త అన్నారు. వాసవి శాంతి ధామం పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామిజిచే కోటి నామ లిఖిత పుస్తక ఆవిష్క రణ చేసినట్లు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వాసవిమాత నామ లిఖిత జపయజ్ఞం రాసేందుకు ఆసక్తి ఉన్న వారికి ఈ పుస్తకాలను అందించనున్నట్లు తెలిపారు.

## ప్రజల్లోకి లయన్స్ క్లబ్ సేవలు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని లయన్స్ క్లబ్ ఇంట ర్నేషనల్ జిఎస్‌టి కోఆర్డినేటర్ గోలి అమరేందర్ రెడ్డి అన్నారు. ఆది వారం జిల్లా కేంద్రంలోని జివివి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన లయన్స్ రీజియన్ మీట్ ఆఫ్ రీజియన్ 4లో పాల్గొని మాట్లాడారు. సేవ చేయడం మానవ ధర్మమని, మనవంతుగా సమాజానికి ఉప యోగపడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పేదల ఆకలి తీర్చ డం, విద్యార్థుల చదువులకు చేయూతనివ్వడం, మహిళలకు ఉపా ధి కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నా రు. నల్లగొండలో నిర్వహించిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం ఆద ర్శనీయంగా ఉందన్నారు. ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమా లు నిర్వహించేందుకు క్లబ్‌లోని ప్రతి ఒక్కరు ముందుకు రావాల న్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూడి వెంకటే శ్వర్ రావు, మోహన్ రావు, దోసపాటి గోపాల్, కోటేశ్వర్ రావు, యానాల మోహన్ రెడ్డి, రఘుపతి, మురళీకృష్ణ, ఎన్ బాలయ్య, రవీందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మీలా వంశీ, రాజా పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్‌లో 15శాతం విద్యకు కేటాయించాలి



**ప్రజాపక్షం/కోదాడ:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఈనెల ఫిబ్రవరిలో ప్రవేశపె ట్టబోయే 202526 వార్షిక బడ్జెట్‌లో విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటా యించాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బదుగుల సైదులు అన్నారు. ఆదివారం కోదాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మ్యానిఫెస్టోలో చెప్పినవి ధంగా అభయహస్తం పేరుతో విద్యకు 15 శాతం నిధులు కేటాయించి, ప్రభుత్వ బడులను పటిష్టం చేసి నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ప్రభుత్వ బడిలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయుల నియామకం, బడిలో పిల్లలను నమోదుకు బలోపేతం చేయాలని కోరారు. నాణ్యమైన విద్యను అందించినప్పుడే పూర్తి స్థాయిలో విద్యార్థులకు న్యాయం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/తుంగతుర్తి(అర్వపల్లి):** మండలంలోని లోయపల్లి గ్రామానికి చెందిన చెడె చిన్న జానయ్య ఇటీ వల నారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసు కున్న తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ ఆదివారం గ్రామానికి చేరుకోని జానయ్య చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనం తరం కుటుంబ సభ్యులకు రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు సామా అభిషేక్ రెడ్డి, రెడ్యా నాయక్, అంజి, కుసువల్ రెడ్డి, సంపత్ నాయుడు, లింగయ్య, వెంకన్న గౌడ్, ముత్తయ్య, నరేష్, కిష్టు నాయక్ పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు కావొస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వం ప్రజ లకు ఇచ్చిన ఏ ఒక్క హామీని పూర్తిగా అమలు చేయ లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళ లకు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలతోపాటు నిరుద్యో గులకు నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామ న్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగళి రెడ్డి, పోట్కొల్ల శ్యామ్ గౌడ్ ఎమ్మెల్యేను కలిసి శాలువా పూలమాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** ప్రతి ఒక్కరూ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆది వారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం మూడవ వార్షికోత్సవం సంద ర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మాజీ ఎంఎ ల్ఏ రవీంద్రకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం మాజీ ఎంఎల్ఏ రవీంద్రకుమా ర్‌ను ఆలయ కమిటి సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగా రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు రమావత్ తుల సిరాం, మాజీ వార్డు సభ్యులు సత్యం, వద్య బాలు, జోహర్‌లాల్, వెంకటేష్, ముడిగె శేఖర్ యాదవ్, తోటపల్లి శ్రీను, దాచేపల్లి నరేందర్, ఆలయ ధర్మకర్త ధనిష్ట తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త కుటుంబానికీ కాంగ్రెస్ అండ



**ప్రజాపక్షం/నూతనకల్:** ప్రతి కార్యకర్త కుటుంబా నికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆది వారం మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొరివి భిక్షం యాదవ్ మరణించగా వారి పార్థివదేహంపై పూల మాలలు, పార్టీ జెండా కప్పి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలో ఇటీవల మృతి చెందిన మేడిపల్లి రాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, పాపయ్య యాదవ్, గ్రామశాఖ అధ్య క్షులు మడ్డి లింగయ్య గౌడ్, గణేష్ యాదవ్, కారిం గుల ఏకసాయిలు గౌడ్, నాగయ్య, సద్గుణచారి, రాం మల్లు యాదవ్, మురళి, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## తాండ్ర కుమార్ వర్ధంతి సభను జయప్రదం చేయాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఈనెల 14న హైదరాబా ద్‌లో నిర్వహించే మాజీ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ తాండ్ర కుమార్ వర్ధంతి సభను జయప్రదం చేయా లని ఎంసిపిఐయు కేంద్ర కమిటీ సభ్యులు వరికు ప్పల వెంకన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో ఏపూరి సోమన్న అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజల పక్షాన బస్తీలోని అనేక సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిం చారన్నారు. బడుగు బలహీన వర్గాల పక్షాన సాగిన పోరాటంలో జైలు జీవితాన్ని గడిపి ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. ఈనెల 18న మిర్యాలగూడలో జరిగే పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశానికి నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు నక్క శ్రీనివాస్, నలుగురి రమేష్, వేముల పెద్ద నర్సయ్య, లింగంపల్లి ఓంకార్, నేతి వేణు, జి నాగరాజు పాల్గొన్నారు.

## ఆలయానికి రూ.52వేలు విరాళం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని పడమటి సోమవారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయానికి యాదాద్రి జిల్లా ఆలేరు మండలం సౌరాజీపేట గ్రామానికి చెందిన గిరి లత ఆంజనేయులు ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ చైర్మన్ సందిగారి బసవయ్యకు రూ. 52,116లను అదే విధంగా సంగం గీత ఉమేష్ రూ.11,116ల విరాళం అందజేశారు. ఈ కార్యక్ర మంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వా రామకృష్ణా రెడ్డి, ధర్మకర్తలు ఆలేటి బలరాం, ఆల్వ గోపాల్ రెడ్డి, మాజీ చైర్మన్ ఎర్రబోతు శ్రీనివాసరావు, తంతరపల్లి ప్రదీప్ గౌడ్, ఆల్వా బలవంత రెడ్డి, పూజారులు జేరు పుల రాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరోవర ఆధ్యాత్మిక పురస్కారం అందుకున్న కృష్ణకాంత్‌నాయక్



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని జ్ఞాన సూర్యభవన్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర విశ్వవిద్యాలయం మౌంట్ అబు రాజస్తాన్ వారిచే మిర్యాలగూడ పట్టణానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీతత కుర్ర కృష్ణకాంత్‌నాయక్‌కు జ్ఞాన సరోవర పురస్కారాన్ని బ్రహ్మకుమారి శకుం తల, పార్వతీ, బ్రహ్మకుమారి పరమేష్, శంకర్‌లు అందించి సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మకు మారి శకుంతల మాట్లాడుతూ కృష్ణకాంత్ భవిష్య త్తులో విద్యారంగంతోపాటు సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు విజయ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా జర్పుల లక్ష్మీ



**ప్రజాపక్షం/డిండి :** కరీంనగర్, ఆది లాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభ ద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు కోసం నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గ ఇంచా ర్జీగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జర్పుల లక్ష్మీ తిరుపతినాయ క్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆమె ఆదివారం మాట్లాడుతూ నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో పట్టభద్రులను చైతన్యం చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గ ఇంచా ర్జీగా నియమించిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డి, రాష్ట్ర ఇంచార్జీ సురభి, ఖాళీద్‌లతో పాటు నా ఎన్నికకు సహక రించిన దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్‌కు ఆమె ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి 38వ బ్రహ్మోత్సవ ఆహ్వాన పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/దేవరకొండ:** డిండి మండల పరిధిలోని దాసరినేమలి పూర్ గ్రామంలో తేది 02/03/2025 నుండి 06/03/2025 గురువారం వరకు జరిగే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి 38వ బ్రహ్మో త్సవ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ దేవరకొండ ఎంఎ ల్ఏ నేనావత్ బాలునాయక్‌ను పట్టణంలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన శుభపత్రికను అందజేసిన దాసరినెమలి పూర్ గ్రామ నాయకులు. ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వెంకటయ్యగౌడ్, మాజీ జెడ్పిటిసి అరుణసురేష్‌గౌడ్, పిపి ఆర్, కొండల్, మాధవరెడ్డి, మహేష్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్‌లో గౌరికుంట తండా టీం విజేత



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని గౌరికుంట తం డాలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బావోజి ఆర్. చందుసాద్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. శనివారం సాయంత్రం ఈ టోర్నమెంట్‌లో గౌరికుంట తండా టీం విజేతగా నిలిచి ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. గుడితండా టీం ద్వితీయ బహుమతిని గెలుచుకుంది, తృతీయ బహుమతిని మల్లేపల్లి టీం గెలుచుకుంది. ప్రథమ బహుమతి విజేతకు ఇస్లావత్ అభిషేక్ నాయక్ రూ. 30,016ను, ద్వితీయ బహుమతి విజేతకు రూ. 16,116, దాత గౌరికుంట తండా మాజీ సర్పంచ్ రమావత్ రాజేశ్వరి దీప్‌లాల్‌నాయక్, తృతీయ బహుమతి విజేతకు రూ. 10,016 నగదును రమావత్ శ్రీదేవిలు ప్రకటించారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని బండకొత్తపల్లి గ్రామానికి చెందిన రాస్తా పురం సోమయ్య అనారో గ్యంతో మరణించడం జరిగింది. ఆదివారం సోమయ్య కుటుంబానికి కృష్ణారెడ్డి ప్రోద్బలంతో ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గద్దాల ఉపేందర్ రూ. 5వేలు ఆర్థిక సాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం





**ప్రజాపక్షం/కోదాడ:** మండలంలోని కాపుగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004/05 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో ఆనాటి తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు మహమ్మద్ ఏక్బాల్, బొడ్డు వీరయ్య, చందా శ్రీనివాసరావు, సట్టు నాగేశ్వర్ రావు, వరప్రసాద్ రావు, కరుణాలతా, రాంమూర్తి, ఉమా, రామారావు, రమేష్, స్నేహలత, బాబురావు, సైదాబి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ నాంపల్లి:** మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల 2011/12 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆదివారం సాయి కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ఒకరికొకరు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా షీల్డ్ తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం ఉపాధ్యాయు లు తిరుమణి శేఖర్, పచ్చిపాల నర్సిహ్మా,రవి, గాదపాక సైదులు, ఒంటెద్దు వెంకటరెడ్డి, కర్నె యాదయ్య, తిరుమణి మోహన్, ఏకుల రమేష్, విద్యార్థులు వెంకట్ రెడ్డి, రవి, శ్రీను,లక్ష్మీప్రసన్న, వసంత, అఫ్రీన్, వైష్ణవి, కృష్ణ, లక్ష్మణ్, ధనమ్మ ఉన్నారు.

**ప్రజాపక్షం/నల్లగొండ** : పట్టణంలోని బొట్టుగూడ హైస్కూల్‌లో 2010/11 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో ఆనాటి తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మోత్కుర్ పరమేష్, శేఖర్, నిఖిత, కృప, జ్యోతి, పవన్‌కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ పశుగణన పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల ఆఖరులోగా 21వ జాతీయ పశుగణన పూర్తి చేయాలని జిల్లా పశు వైద్య, పశు సంవర్థకశాఖ అధికారి డాక్టర్ ఎస్ ఎంఏ.ఖాద్రీ కోరారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటరినేరియన్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆయనతోపాటు సహాయ సంచాలకులు డాక్టర్ విశ్వేశ్వర్‌రావు, జిల్లా టీఎన్‌జీవో కార్యదర్శి శేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీవీఎహెచ్‌వో మాట్లాడుతూ ఈనెల 28 వరకు పశుగణన పూర్తి చేయాలని ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. టీఎన్‌జీవో కార్యదర్శి శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మూగజీవాలకు సేవ చేసే పశుసంవర్థకశాఖ ఉద్యోగులు, అధికారులు సమన్వయం పనిచేయాలన్నారు. టీఎన్‌జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు మురళి, ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు అజీమొద్దిన్, జానిఫాసా, సుజాత, నాగరాజుయాదవ్, జీవన్, జనార్థన్, ప్రకాశ్, జనార్థన్, స్వాతి, జ్యోతిలత, లక్ష్మ ణ్‌రావు, నిర్మ ల, సమీన, అరుణ, అనిత, హుస్సేన్, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా మల్లిఖార్జునస్వామి కల్యాణం

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మం డలంలోని సిరిపురం గ్రామంలో శ్రీభ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి దేవాలయం వార్షికోత్సవం లో భాగంగా ఆదివారం స్వామివారి దివ్య కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ నాగమణిబుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ఎదుర్కొల కార్యక్రమం అనంతరం యాగ్నిక బ్రహ్మ నాగార్జున ఆచార్యుల అర్చకత్వంలో కల్యా ణ ఘట్టాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మహిళలు వడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కల్యాణానికి ముందు ఆలయంలో హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఏబీఆర్ నాగమణి ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశా రు. వేడుకల్లో ఆలయ ఛైర్మన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి, రాపోలు నరసింహా, బడుగు రమేష్, అప్పం రామేశ్వరం, రాపో లు రమేష్, బల్గూరి అంజయ్య, సూదిని చంద్రారెడ్డి పాల్గొన్నారు.



## విజయోత్సవ ర్యాలీ

**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** ఢిల్లీలో శాసనసభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిక స్థానాలు గెలుపొందడంతో మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజోత్సవ ర్యాలీ నిర్వహించి,మిఠాయిలు పంపిణీ చేసి,బాణాసంచ కాల్చారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ,జిల్లా స్పోక పర్సన్ బొబ్బలింద్రారెడ్డి,బీజేవై మండల పార్టీ అధ్యక్షులు పైళ్ళ ప్రశాంత్, బీజేవైఎం జనరల్ సెక్రెటరీ, లోడ్ మహేష్, భూత్ అధ్యక్షులు లోడ్ వెంకటయ్య, యాస వెంకట్ రెడ్డి, రేగటి మచ్చగిరి పాల్గొన్నారు.



## బిజెపి అధ్యక్షుడిగా వర్షిత్ రెడ్డిని మార్చాలి

**ప్రజాపక్షం/నల్లగొండ** : నల్లగొండ జిల్లా బిజెపి అధ్యక్షునిగా వర్షిత్ రెడ్డి నియామకాన్ని పునః సమీక్షించాలని డిమాండ్ బిజెపి కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసనలో 100 మంది సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ లు నిరసన తెలిపారు.బిజెపి జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడానికి వచ్చిన కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ కు బిజెపి నాయకులు,,కార్యకర్తలు నల్ల కండువాలు వేసుకొని ప్లే కార్డులతో మౌన నిరసన తెలిపారు.జాతీయ పార్టీ సూచించిన నియమ నిబంధనలు తుంగలో తొక్కి ఏకపక్షంగా జిల్లా అధ్యక్షులు నియమించడానికి తీవ్రంగా ఖండించారు.నల్లగొండ జిల్లాకు రెండుసార్లు జిల్లా అధ్యక్షునిగా నియమించిన నాగం వర్షిత్ రెడ్డికి పార్టీలో బూతు స్థాయి నుండి జాతీయస్థాయి వరకు ఏదైనా పదవిలో పనిచేసిన అనుభవం ఉందా, అలాంటి వ్యక్తికి రెండుసార్లు జిల్లా అధ్యక్షునిగా ఎలా నియమిస్తారు అంటూ ప్రశ్నిచ్చారు. నిరసన కార్యక్రమంలో నల్గొండ పార్లమెంటు కన్వీనర్ , మాజీ ఫోర్ లీడర్ బండారు ప్రసాద్ బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, మాజీ కౌన్సిలర్స్ బొజ్జ నాగరాజు కంకణాల నాగిరెడ్డి గుర్రం ఎంకన్న



రావిరాల వెంకటేష్ దాసరి సాయి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి ఎస్ సి మోర్చా జిల్లా అధ్యక్షులు పెరిక మణికుమార్, దాయం భూపాల్ రెడ్డి, దాసరి ఈశ్వర్ అక్కెనపల్లి బలరాం, ఏరుకొండ హరి సముద్రాల తదితరులు పాల్గొన్నారు.



## పట్టు వస్త్రాలంకరణ

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తిని నరేష్ కుమారుల పట్టువస్త్రాలంకరణ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలపార్టీ ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, జిల్లా నాయకులు బద్దుల రమేష్, ఎస్కె.చాంద్, నాయకులు బత్తుల వెంకన్న, పులివలుపుల వీరస్వామి, కోయగూరి వెంకటేష్, మారోజు అనంత చారి, బత్తిని మహేష్, శ్రీధర్, బుర్రి శ్రీశైలం, గుజ్జల సంజీవరెడ్డి, నల్ల సైదులు, మోసబ్, స్వామి, అంజాద్, నాగరాజు, అశోక్, ప్రదీప్, శ్రీను, సాయి, లింగస్వామి, మచ్చ గిరి పాల్గొన్నారు.

## యువత కొత్త ఆలోచనలు చేయాలి : డాక్టర్ రాజ్‌కుమార్




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** యువత కొత్త ఆలోచనలు చేయాలి అద్భుతాలు సృష్టించాలని సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీ చావా రాజ్ కుమార్ అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని దాతర్ పల్లి గ్రామంలో ఆదివారం young India young leadership, (ONE STOP SOLUTION FOR YOUTH) ఎన్జీవో ఆర్గనైజేషన్ 5వ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ Lead Today change Tomorrow అనే లక్ష్యంతో యువత కాలంతోపాటు ధైర్యంగా ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్, విద్యుత్ శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ బత్తిని కృష్ణ, వైస్ చైర్మన్ అంబోజు మల్లేశం, సార్ జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్, జాయింట్ డైరెక్టర్ గాజుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్, శ్రవణ్ కుమార్, గ్రామ యువతీ యువకులు పాల్గొన్నారు.

## పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవం

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి** : ఈనెల 2వ తారీఖున ప్రారంభమై వారం రోజులపాటు అంగరంగ వైభవంగా చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఆదివారం గ్రామహమోత్సవ కార్యక్రమంతో ముగిశాయి. ఈ సందర్భంగా శివపార్వతులను గట్టు పైనుండి వాహనంపై గట్టు కింద గల చెరువుగట్టు గ్రామం ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో కోలాటాల మధ్య, భక్తులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపు కార్యక్రమం కన్నుల పండుగగా దేవస్థాన ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ ఈవో నవీన్ కుమార్, సూపర్ ఇండెంట్ తిరుపతి రెడ్డి,దేవస్థానం సిబ్బంది నరసింహారెడ్డి,ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ రెడ్డి,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# బోనస్ బోగస్‌తో రైతులను మోసం చేసిన కాంగ్రెస్

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** బోనస్ బోగస్‌తో రైతులను మోసం చేసిన కాంగ్రెస్ అని, హామీలు అమలు చేయక పోతే స్థానిక ఎన్నికల్లో రైతులు గ్రామాల్లో తిరగనివ్వరని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని, 50శాతం మందికి కూడా పూర్తి చేయలేదన్నారు. రూ. 2లక్షల పైన రుణం ఉన్న రైతులు మిగతా డబ్బులు బ్యాంకులకు చెల్లించారని, రుణమాఫీ అవుతుందనుకుంటే రైతులు మళ్ళీ అప్పులపాలయ్యారన్నారు. రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని రూ.12 వేలకు తగ్గించారన్నారు. పెట్టుబడి సాయానికి కోతలు పెట్టారని, నేటికి రైతుభరోసా రైతుల ఖాతాల్లో జమ కాలేదని, రాజ్యాంగం అమలైన రోజు హామీలు అమలు చేస్తామని మాట తప్పి పవిత్రమైన రాజ్యాంగాన్ని,జనవరి 26 ను అపవిత్రం చేసారన్నారు. ఎకరాకు రూ.500 బోనస్ బోగస్ బోగస్ గా మారిందన్నారు. అన్ని పంటలకు క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించి కేవలం సన్న వడ్లకే బోనస్ ఇస్తామని మాట మార్చారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 86,40,000 క్వింటాళ్ళ ధాన్యానికి సంబందించిన రూ. 432 కోట్ల బోనస్ చెల్లింపులు పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాక రైతులు అదికారుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. రెండో పంటకు సిద్ధం కావాల్సిన రైతులు బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ప్రైవేట్ మార్కెట్ లో రూ. 3000 రూపాయల వరకు ధర ఉన్నా బోనస్ కోసం రైతులు ప్రభుత్వాన్ని నమ్మి దాన్యాన్ని విక్రయించారు. ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ జమచేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. కేసీఆర్ పాలనలో రైతులు సుభిక్షంగా ఉన్నారన్నారు. సమయానికి పెట్టుబడి, కరెంట్, నీళ్ళతో వ్యవసాయం పండగైందన్నారు. కాంగ్రేస్ పాలనలో వ్యవసాయం దండగలా మారిందని, కాంగ్రేస్ అనాలోచిత నిర్ణయాలతో రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలని, రూ. 2 లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15 వేల రైతుభరోసా, అన్ని పంటలకు బోనస్, కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందే ఈ హామీలను పూర్తి చేసి గ్రామాల్లోకి రావాలని, లేదంటే ప్రజాతిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మీ బూటకపు 420 హామీలు, బోగస్ గా మారిన బోనస్ లను ప్రజలు గమనిస్తున్నారు. తక్షణమే పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులను విడుదల చేయాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంది..

# విద్యార్థులకు దీన్ ఇల్మ్ అవగాహన సదస్సు

## మదర్సా అరబ్బీ పాఠశాల ప్రిన్సిపాల్ మౌలానా సాదిక్



**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని హౌసింగ్‌బోర్డ్(సీతారాంపురం) శివారులో ఉన్న మదర్సాయేఇస్లామియా రౌజాతుల్ బనాత్ బాలికల అరబ్బీపాఠశాల మదర్సాలో దీన్ ఇల్మ్ పట్ల అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా సదస్సులో మత పెద్దలుమౌలానా అమ్మర్ అభిద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.దీన్ ఇల్మ్ ప్రాముఖ్యతను వివరించారు. మదర్స ప్రిన్సిపాల్ మౌలానా సాధిక్ పాషా విద్యార్థుల విద్యాభ్యాసం, నడవడిక గురించి వివరించారు. మదర్సా వైస్‌ప్రిన్సిపాల్ హాపీజ్ సాజిద్ ఖురాన్ కంప్లీట్ చేసిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.సద్సుకు వచ్చిన మత పెద్దలకు మదర్సా సదర్ సయ్యద్ సర్వర్ షీల్డ్‌లు బహూకరించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ, బంగ్లా, సీతారాంపురం, హౌసిం గ్ బోర్డ్ మత పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి కీర్యానాయక్ గుండెపోటుతో మృతి

**ప్రజాపక్షం/గూడూరు:** గూడూరు మండలంలోని తీగలవేణీ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి కీర్యానాయక్ అదివారం తెల్లవారుజాము గుండెపోటుతో మృతి చెందారు,విషయం తెలుసుకున్న మహబూబాబాద్ జీల్లా నుండి పలువురు నామకులు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కేళ్ళపల్లీ రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్,మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి మాజీ ఎంపిటిసీ కీర్యానాయక్ మృతి దేహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు నివాళులర్పించారు.కీర్యానాయక్ కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటామని చేప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు కాయితోజు దెదేందర్‌చారి, మండిలాల్, మాజీ సర్పంచ్ వేం శైలజ మోహన్ రెడ్డి, నరసింహానాయక్, మాజీ సర్పంచ్ కలమ్మ ,సత్యం బిచ్చు,బాలు తదితరులు పాల్గోన్నారు.

# డ్రైవర్ల నిర్లక్ష్యంతో కూలీలకు ప్రమాదం

## ఎస్ఐ వీరభద్రం రావు



**ప్రజాపక్షం/ కమలాపూర్:**పొట్టకూటి కోసం కూలీలు స్వగ్రామాలను వదిలి ఇతర ప్రాంతాలకు ఆటో ట్రాలీ వాహనాలలో వెళ్ళి కూలీ పనులు చేసుకుంటున్న కూలీలు డ్రైవర్ల నిర్లక్ష్యంతో ప్రమాదాలకు గురవుతూ వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని కమలాపూర్ ఎస్ఐ వీరభద్రం రావు తెలిపారు. మండలంలోని భీంపల్లి క్రాస్ రోడ్ వద్ద ఆటో ట్రాలీ వాహనంలో ప్రయాణిస్తున్న కూలీలకు, డ్రైవర్లకు ప్రమాదాల పై అవగాహన కల్పించారు. వాహనంలో పరిమితికి మించి కూలీలను తరలించడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, కూలీలతో పాటు డ్రైవర్లు నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు. వాహనాల డ్రైవర్లు వాహనాలకు సంబంధించిన ధ్రువ పత్రాలతో పాటు ఫిట్ నెస్ ఉంటేనే వాహనాలను నడపాలని, లేని యెడల చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాలీ పరిమితికి మించి కూలీలు వాహనాలలో వెళ్ళ రాదని తెలిపారు. అంతేకాకుండా ఇటీవల గూడూరు గ్రామ శివారులో ప్రమాదానికి గురై సుమారు 10 మంది కూలీల కుటుంబాలు రోడ్డున పడ్డాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మోహన్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డి విజన్ ఎల్లాపూర్ గ్రామం లోఆది వారం రాజ శేఖర్,సురేష్,శ్రీనివాస్,మురళి,బుచ్చిరాముల ఆధ్వర్యంలో జడ్‌పిహెచ్ఎస్ ఎల్లాపూర్ పాఠశాలలో 20012002 పదవతరగతి బ్యాచ్ పూర్వవిద్యార్తుల ఆత్మీయసమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య నేర్పిన ఉపాధ్యాయులు తిరుపతి,సదానందం, బుచ్చి రాములు,సుధీరు, హసన్ పర్తి మండల ప్రజా పక్షం రిపోర్టర్ కుమారస్వామి, ఆయాకమలమ్మలను ఆహ్వానించి శాలువాతో సన్మాంచి ఘనంగా సత్కరించారు. తొలుత వెలిశోజు బుచ్చి రాములు అధ్యక్షోపాన్యాసం చేస్తూ అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ 23 సంవత్సరముల తరువాత పూర్వ విద్యార్థులమైన మనమందరంకలుసు కున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. సన్మాన గ్రహితలైన ఉపాధ్యాయలు మాట్లాడుతూ విద్యార్థుల యోగ క్షేమాలు తెలుకొని మమ్మల్ని ఆహ్వానించి సత్కరించినందుకు విద్యార్థులకుకృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు డీజే సౌండ్ పాటలతో నృత్యాలు చేస్తూ సంతోషంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలు, పూర్వ విద్యార్థులు, కమలమ్మ, పాఠశాల స్కావెంజర్ ఎర్ర .ఐలయ్య పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే రేవూరి

**ప్రజాపక్షం/ఆత్మకూరు:** మండలంలోని కామారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రాదారపు చిరంజీవి శిరీషల కూతురును పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆశీర్వదించి నూతన వస్త్రాలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు, బూర రాజేందర్, లక్కర్స్ ముత్తయ్య, కామారం గ్రామాధ్యక్షుడు లక్కర్స్ రాజు, కాంగ్రెస్ నాయకులు అలువాల రవి, ఎలగొండ మొగిలి, ప్రతాప్‌రెడ్డి, లింగమూర్తి, కంది కమలాకర్‌రెడ్డి,



సానబోయిన శ్రీను, కాంగ్రెస్ నాయకులుపాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేత



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాతృచ నర్సయ్య అనారోగ్యంతో మరణించగా ఆదివారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి నిత్యవసర వస్తువులు అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మాజీ సర్పంచ్ గజవెల్లి ప్రసాద్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల రంగా రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, అమ్మి రెడ్డి, కోలా సంపత్, గజవెల్లి రాజు, బక్క ఎల్లయ్య, చొప్పర గట్టుమల్లు, ఎల్లస్వామి, రవి నాయక్, మహేష్, దోమల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం కష్టపడి పని చేయాలి



**ప్రజాపక్షం/రాయపర్తి:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మైలారం గ్రామంలోని ఆయన నివాసంలో జెతురం తండా గ్రామ పంచాయతీ పరిధిలోనీ రావుల తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, మండల నాయకులు జినుగు అనిమి రెడ్డి, రంగు కుమార్ గౌడ్, పూస మధు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, లేతాకుల రంగా రెడ్డి, లేతాకుల మధుకర్ రెడ్డి, అమ్మి రెడ్డి, గారే నర్సయ్య, ఐత రాంచందర్, ఎల్లస్వామి, కోలా సంపత్, జాటోత్ అనిల్, నేతవత్ శ్రీధర్, నర్సింహా, భద్రు

# త్వరలో మరిపెడ ఎస్‌సి హాస్టల్ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/మరిపెడ:**త్వరలో మరిపెడ మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహంలో 1977–2024 వరకూ చదివిన హాస్టల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించనున్నట్లు సోమవారపు వీరస్వామి తెలిపారు. ఆదివారం మరిపెడ మండల కేంద్రంఓని ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1977–2024 వరకూ మరిపెడ కార్గిల్‌సెంటర్ దగ్గర ఉన్న సాంఘీక సంక్షేమ బాలుర వసతిగృహంలో చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళన్నాన్ని నిర్వమిస్తున్నట్లు ఇప్పటివరకూ 100మంది విద్యార్థులను గుర్తించామని తెలిపారు.ఈ హాస్టల్‌లో చదువుకున్నవిద్యార్థులు ఎవరైనా ఉంటే సోమవారపు వీరస్వమిని సంప్రదించి వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంపల హుస్సేన్,బాషిపంగు వెంకన్న, బూర్గుల వెంకన్న, తప్పట్ల వెంకన్న, బుచ్చయ్య డీలర్, జానయ్య, ఏనుగుతల మల్లయ్య, యామని శ్రీనివాస్, ఎం.వెంకన్న,అయోధ్య, నారాయణ, డి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు వరమిచ్చినా.. పూజారి కరుణిస్తలేదు



ప్రజాపక్షం/చిలిపిచేడ్: దేవుడు వరమిచ్చిన, పూజారి కరుణిస్తలేదు అన్న చందంగా మారింది కల్యాణ లక్ష్మి లబ్ధిదారుల పరిస్థితి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంచడంలో రెవిన్యూ యంత్రాంగం జాప్యం చేస్తు న్నారు. మండల వ్యాప్తంగా 45 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులు వచ్చాయి. వాటిని లబ్ధిదారులకు గత నెలలో లబ్ధిదారులకు చెక్కులు పంచడం కోసం హడావిడి చేసిన రెవిన్యూ అధికారులు సాయంత్రం లబ్ధిదారులకు, ఎమ్మెల్యే కు సమాచారం ఇచ్చి రేపు చెక్కులు పంపిణి చేస్తాం అని చెప్పి మళ్ళీ రాత్రికి రాత్రే అట్టి కార్యక్రమాన్ని రద్దు చేశారు. దీనిపై బిఆర్ ఎస్ నాయకులు సైతం ఒక్క రోజు ఆందోళన చేసి, తర్వాత వాటి గురించి మాట్లాడే వారే లేకుండా పోయారు. ఇప్పుడు లబ్ధిదారుల పరిస్థితి దేవుడు వరమి చ్చిన, పూజారి కరుణిస్తలేదు అన్న చందంగా మారింది. ఈ విషయం పై ఎమ్మార్వో ముసదిక్ ను వివరణ అడగగా ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున కలెక్టర్ ని అనుమతి అడిగి చెక్కులను పంపిణి చేస్తామన్నారు.

**రాజకీయం కొరకే చెక్కుల పంపిణి నిలుపుదల**

కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల కేవలం రాజ కీయం కొరకే వాటిని లబ్ధిదారులకు పంచకుండా నిలి పివేశారు. స్థానిక ఎమ్మెల్యే బిఆర్ ఎస్ ఎమ్మెల్యే ఉండని ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీ యాల ద్వారానే లబ్ధిదారులకు చెక్కులను అంద కుండా చేశారు. ఎన్నికల కోడ్ కు ముందు చెక్కులను ఆపి ఇప్పుడు ఎన్నికల కోడ్ అనడం సమంజసం కాదు. లబ్ధిదారులకు ఈ వారం రోజుల్లో చెక్కులు పంపిణి చేయకుంటే తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులతో కలిసి ఆందోళన చేస్తాం.

**లక్ష్మణ్.. సోమక్కపేట (సర్పంచ్)**

**అప్పుచేసి పెళ్లి చేసినం**

సంవత్సరం క్రితం మా యొక్క కూతురి వివాహం అప్పు చేసి మరి చేసినాం. గత నెలలో తహసీల్దార్ కార్యాలయం నుండి సాయంత్రం ఫోన్ చేసి రేపు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపుతాం రమ్మ న్నారు. మళ్ళీ అదే రోజు రాత్రికి ఫోన్ చేసి ప్రోగ్రాం రద్దు అయింది వద్దన్నారు. అప్పుచేసి పెళ్లి చేసినం సారు మిత్తులు మీద పడుతున్నాయి. త్వరగా చెక్కులు ఇప్పియ్యండి సారు...యూసుఫ్... చిలిపిచేడ్.. (లబ్ధి దారుడు).

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/కొడిపల్లి: 1987 88వ బ్యాచి పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళన సమావేశం జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది. 1987 88వ బ్యా చ్ కి సంబంధించి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాగరంగా సమావేశ వేదికపైకి ఆహ్వానించి, విద్యార్థుల పరిచయ వేదికలను ఏర్పాటు చేసుకున్న తర్వాత గురువులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఎం పుండరీకం గౌడ్, కాలేరు రాములు, కాజా యూసుఫ్ అలీ ఉపాధ్యాయులకు ఘనంగా పూలమాలు వేసి శాలువాలతో సన్మానించడం జరిగింది. తోటి విద్యార్థులు స్నేహితులు అప్పటి జ్ఞాపకాల గుర్తు వేసుకుంటూ, తోటి మిత్రుల కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసుకోవడం జరిగింది. కేక్ ను గురువుల చేత కట్ చేసి తోటి మిత్రులందరికీ కేకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 198788వ బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్



ప్రజాపక్షం/శివ్వంపేట : స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం ఏదుల్లాపూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, బీఆర్ఎస్ మండలాధ్య క్షులు రమణాగౌడ్‌లు విలేకరుల సమావేశంలో మాట్లా డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఖచ్చితంగా అమలుచేయా లని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. బీసీలను మోసం చేస్తే కాంగ్రెస్ బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు కల్లూరి వెంకటేశ్, ముద్ద గల్ల లక్ష్మి నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ పద్మవెంకటేశ్, దొడ్ల అశోక్, ముత్యాలు, ముద్దగల్ల రాజు, సుదర్శన్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఆర్థికసాయం చేసిన నవీన్‌గుప్తా



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట మండలం గూడురు గ్రామానికి చెందిన నీరుడి రవి అనారోగ్యంతో మృతిచెం దగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీ న్‌గుప్తా రూ. 5000 ఆర్థికసాయాన్ని గ్రామకమిటి అధ్యక్షులు శంకర్‌గౌడ్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్య క్రమంలో పెద్ద నర్సింలు, చిన్న నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి తోటి స్నేహితుల ఆర్థిక సహాయం



ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండల కేంద్రానికి చెందిన మొగి లిపాక మల్లేశం అనారోగ్యంతో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని తనతో కలిసి చదువుకున్న తోటి మిత్రులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సంద ర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి 1997–98 బ్యాచ్‌కి చెందిన మల్లేశంతో కలిసి చదువుకున్న తోటి మిత్రులు చిన్నతనంలో కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో స్నేహితులందరు కలిసి వారి కుటుంబానికి ఆసరాగా ఉండాలని భావించి బ్యాచ్ తరపున రూ.31వేలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపికి పట్టం కట్టిన ఢిల్లీ ప్రజలు



ప్రజాపక్షం/శివ్వంపేట : ఢిల్లీ అభివృద్ధి సాధ్యమన్న విశ్వాసం తోనే బీజేపీ పార్టీని ప్రజలు ఆదరించారని బీజేపీ మండలాధ్య క్షులు పెద్దపులి రవి అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో బీజేపీ ఘనవిజయం సాధించిన సందర్భంగా మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో డప్పు చప్పుళ్లతో టపాసులు కాలుస్తూ విజయోత్స వాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యుల పార్టీగా ప్రారంభమై అవినీతి ఊబిలో కురుకపోయిన ఆప్ కు ఢిల్లీలో అన్ని వర్గాల ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. పీఎం మోది వికసిత్ భారత్ సంకల్పానికి ఢిల్లీ ప్రజలు మద్దతు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులు గుల్లయ్యగారి సుదర్శన్, బొంది శ్రీనివాస్, దాసరి నర్సమ్మ దుర్గయ్య, బాసంపల్లి శ్రీధర్‌గౌడ్, తలారి అశోక్, జింక శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# కృషి వికాస్ యూత్ అధ్యక్షుడిగా చాంద్ పాషా



ప్రజాపక్షం/రేగొండ : కృషి వికాస్ యూత్ నూతన అధ్యక్షునిగా మహ మ్మద్ చాంద్ పాషా ఏకగ్రీవంగా నియ మితులైనట్లు మాజీ అధ్యక్షులు తక్కల పల్లి క్రాంతి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో కృషి వికాస్ యూత్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని నియమించుకున్నారు. అధ్యక్షులుగా చాంద్ పాషా, ఉపాధ్యక్షులుగా భాస్కర్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ యూసుఫ్, కోశాధికారిగా మహమ్మద్ అక్బర్, సంయుక్త కార్యదర్శిగా మహ మ్మద్ ఇమ్రాన్, గౌరవ సభ్యులుగా ఉజాని గోపాల్, కత్తి సురేష్ నియమితు లైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన అధ్యక్షులు మహమ్మద్ చాంద్ పాషా మాట్లాడుతూ, తనపై నమ్మకంతో అధ్యక్షునిగా నియ మించినందుకు యూత్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. యూత్ అభి వృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# విద్యార్థి దశలోనే లక్ష్యాలు ఏర్పరచుకోవాలి



ప్రజాపక్షం/జఫర్‌గడ్: విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్ప రచుకుని ఆ దిశగా కృషి చేయాలని డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం, అవోపా సేవా సంఘం నాయకులు విద్యార్థులకు సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో అవోపా, డిటిఎఫ్ సంయుక్తంగా 10 వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీటీఎఫ్, అవోపా నేతలు మా ట్లాడుతూ విద్యార్థులు వచ్చే నెలలో జరుగనున్న 10వ తర గతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులు సాధించాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలలో నిలవాలన్నారు. అనం తరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్య క్రమంలో నిర్వాహకులు సురేష్, బెలిదె పూర్ణచందర్, దొడ్డ రాజ్‌కుమార్, బోనగిరి శ్రవణ్‌కుమార్, సీనియర్ ఉపాధ్యా యులు చిలుకమర్రి వెంకటాచార్యులు, బజ్జూరి మెడికల్ కృష్ణమూర్తి, గంధ సోమన్న, బెలిదె హరిశంకర్, అక్షిత్, అజిత్‌ఖాన్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కురుమలకు మెజార్టీ సీట్లు ఇవ్వాలి



ప్రజాపక్షం/పాలకుర్తి: రాబోయే స్థానిక సంస్థలలో కురుమలకు అన్ని రాజకీయ పార్టీలు అధిక సీట్లు కెటాయించాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు జాయ మల్లేష్ కోరారు. ఆదివారం మండల కేం ద్రంలో జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పాల కుర్తి వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో ఉన్న కురుమ కులస్థులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు అన్ని రాజకీయ పార్టీ లు టికెట్లను కెటాయించి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కో రారు. కురుమలకు సీట్లు కెటాయించిన పార్టీలకే ఓట్లు వేయా లన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నా రు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మల్యాల వరుసరా ములు, సతీష్, యాకయ్య, శ్రీశైలం, సురేష్, మధుసూదన్, సుధాకర్, రవీందర్, అశోక్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిపై ఎమ్మెల్యే కడియంను కలిసిన యువకులు



ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని తిడుగు గ్రామ యువకులు, నాయకులు గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో అభివృద్ధి పనులను చేపట్టాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే తిడుగు నుండి గర్మిళ్లపల్లి వరకు రోడ్డుకు ఇప్పటికే తాత్కాలిక మరమ్మ త్తులు చేపట్టి శాశ్వత బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు త్వరలోనే మంజూరవుతుంద న్నారు. గ్రామంలో ఓపెన్ జిమ్, అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనే జీల నిర్మాణానికి సైతం అతిత్వరలోనే మంజూరు హామీ ఇచ్చారు. దీంతో వారు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శత సహస్ర సూర్య నమస్కారల ప్రదర్శన సక్సెస్

* వండర్ బుక్ ఆఫ్ రికార్డుకు చేరిన సిద్దిపేట కీర్తి పతాక
* రాష్ట్రంలో 20 జిల్లాల నుండి పాల్గొన్న 1484 యోగసాధకులు
* 4.02.154 లక్షల సూర్య నమస్కారాలతో రికార్డు




**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ప్రపంచ యువనికపై సిద్దిపేట కీర్తి పతాకం మరోమారు రెపరెపలాడింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన శత సహస్త్ర సూర్యనమస్కారాల ప్రదర్శన అద్భుతంగా సాగింది. లక్ష సూర్యనమస్కారాలు చేయటం లక్ష్యం కాగా నాలుగు లక్షల రెండువేల ఒక వంద యాభైనాలుగు 4.02.154 సూర్య నమస్కారాలు చేసి యోగ సాదకులు ప్రపంచానికి ఆరోగ్య సందేశాన్ని ఇచ్చారు.వండర్ బుక్ ఆఫ్ ఇంటర్నేషనల్ రికార్డులో ఈ సూర్యనమస్కారాలు నమోదు చేశారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డు ఇంటర్నేషనల్ జ్యోతి నిర్వాహకులు సర్టిపికేట్ మోడల్ అందచేశారు. తెలంగాణ రాష్ట్రంలో 20 జిల్లాల నుండి 1484 యోగసాధకులు ఈకార్యక్రమంలో పాల్గొని తమ ఉత్సాహాన్ని ప్రకటించారు. సిద్దిపేట జిల్లా యోగసన స్పోర్ట్స్ అసోసియేషన్ ,వ్యాస మహర్షి యోగ సోసైటి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ప్రారంభమైన శత సహస్త్ర సూర్య నమస్కారాల ప్రదర్శన జాతీయ స్థాయిలో రికార్డు నెలకొల్పింది. రాష్ట్ర యోగ మోడలిస్ట్, ప్రముఖ యోగ గురువు తోట సతీష్ నేతృత్వంలో ప్రదర్శన, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. 25ఏండ్ల లోపు, 25 ఏండ్ల పైబడిన వారికి వేర్వేరుగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. పురుషులకు. మహిళలకు వేర్వేరుగా పోటీలు జరిగాయి. నాలుగు విభా



గాల్లో జరిగిన పోటీల్లో ఐదేండ్ల నుండి 72 ఏండ్ల వయస్సు ఉన్న వారు ఉత్సాహాంగా పాల్గొని ఉత్తేజాన్ని నింపారు. వండర్ బుక్ ఆఫ్ రికార్డు ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులకు యోగ సాధుకులకు అథితులకు మోడల్.సర్టిఫికేట్లు అందచేశారు.

*** యోగ ఆరోగ్య ప్రదాయిని మానవాళికి అమృత వాహిని– అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

శత సహస్త్ర సూర్య నమస్కారాల రాష్ట్ర స్థాయి పోటీలను సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగ శారీరక దృడత్వానికి, మానసిక ప్రశాంతకు చేకూర్చుతుందన్నారు. ఆరోగ్యాన్ని అందించే యోగ మానవాళికి అమృతం లాంటిదన్నారు.ఈ అద్భుత ప్రదర్శనతో సిద్దిపేట జిల్లా కీర్తిని ప్రపంచానికి సగర్వంగా చాటిచెప్పిన నిర్వాహకులను అభినందించారు. సిద్దిపేట సీనియర్ సివిల్ జడ్జి స్వాతి రెడ్డి మాట్లాడుతూ భారతీయ యోగశాస్త్రం ప్రపంచానికి మార్గదర్శకమన్నారు. ఆరోగ్యంగా ఉండాలనుకునేవారు తప్పకుండ యోగ సాధన చేయాలని సూచించారు. ఆనంతరం విజేతలకు బహుమతులు.సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ యోగ సాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు విరాహాత్ అలి,రంగాచారి, అరవింద్, తోట అశోక్, నిమ్మ శ్రీనివాస్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, పరమేశ్వర్, తోట సంధ్య, చిప్ప ప్రభాకర్ . వాసవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులకు సన్మానం..

**ప్రజాపక్షం/కడం:**కడం మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్మల్ జిల్లా ఆర్టీఏ మెంబర్‌గా ఎంపికైనటువంటి తుమ్మల మల్లేష్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ కడం మండల యువజన అధ్యక్షులుగా ఎన్నికైనా రేంకల శ్రీనివాస్ యాదవ్ లకు ఆదివారం రోజున ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బోదాసు రాజన్న,మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్ రెడ్డి,నిర్మల్ జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షుడు తరిశంకర్,మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఊరే జలజ,బిసిఅధ్యక్షుడు నరసయ్య,ఆకుల లచ్చన్న,ముస్కు రాజేందర్ రెడ్డి,బొంగు గంగాధర్ గౌడ్,కసుల భూమన్న గోష్కుల మల్లేష్,పడాల లింగన్న ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నా రు.

## ముత్యాల పోచమ్మ బోనాలు..

**ప్రజాపక్షం/కడం :**కడం మండలంలోని పాత కొండుకూర్ గ్రామంలో గల ముత్యాల పోచమ్మ ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా అదివారం రోజున అమ్మవారికి భక్తి శద్దలతో బొనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తు లు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నా రు.

## పల్లెల్లో మొదలైన స్థానిక ఎన్నికల సందడి

**ప్రజాపక్షం/ వీర్నపల్లి:**స్థానిక సంస్థల ఎన్నికలు ఈ నెలలో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం కసరత్తు చేయడంతో పల్లెల్లో ఎన్నికల సందడి మొదలైంది. మండలంలో మొత్తం 17 గ్రామాలు,132 వార్డులుండగా 11863 ఓటర్లు ఉన్నారు. మూడు విడతలలో ఎన్నికలు నిర్వహణ ఉండగా, రిజర్వేషన్ల జాబితా కోసం వేచి చూస్తున్నారు. ఇదిలా ఉండగా ప్ర జలు మాత్రం నిస్వార్థంగా ఉండి, గ్రామాభివృద్ధికి పాటు పడే వ్యక్తులకు పట్టం కట్టే యోచనలోఉన్నారు.

## జ్వాలా ట్రస్ట్ కూరపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు



**ప్రజాపక్షం/మంగపేట:** జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ కూరపాటి పౌండేషన్ ఆధ్వర్యంలో కూరపాటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం మంగపేట ఉన్నత పాఠశాల లో ఉచితంగా మేగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. సుమారుగా 200 మందికి పైగా అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరపాటి రమేష్ మాట్లాడుతూ, ఆధునిక జీవన విధానం లో వచ్చిన మార్పుల వలన ప్రజలు వారి ఆధునిక జీవన విధానంలో జంక్ ఫుడ్ కి అలవాటు మంచి నీరు తక్కువగా తాగడం వల్లనా పీచు పదార్థాలు తీసుకోకపోవడం వలన ఫైల్స్ ఫిషర్ ఫిస్టులా వంటి వ్యాధులతో బాధపడుతున్నారు. అలాంటి వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని రోజుకు 5 లీటర్ల వాటర్ పీచు పదార్థాలు తీసుకోవాలని, డాక్టర్ కూరపాటి రమేష్ సూచించారు. డాక్టర్ కూరపాటి రాధిక స్త్రీల వైద్య నిపుణురాలు మాట్లాడుతూ, స్త్రీలలో తరుచుగా వచ్చు గర్భసంచి సమస్యలు అండాశయా కంతులు గురించి మాట్లాడుతూ, ఒకవేళ ఆపరేషన్ అవసరం అయితే ల్యాప్రోస్కోపిక్ ధ్వారా అతితక్కువ ఖర్చుతో ఆపరేషన్ చేస్తామని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో జ్వాలా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్, ట్రస్ట్ సభ్యులు కూరపాటి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### పలు శుభ కార్యక్రమాలకు హాజరైన

## కాంగ్రెస్ పార్టీ నాయకులు



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు మంగపేట మండల కేంద్రంలోని సాదు స్వప్న రాజుల కుమార్తెలు హిమశ్రీ, జాహ్నవిలకు నూతన వస్త్ర ఫలపుష్పలంకరణ వేడుకకు హాజరై దీవించగా అదేవిధంగా మండలంలోని రమణక్కపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొంకతి సాంబశివరావు మేనకోడలు పెద్దబోయిన ముకుంద రావు, కనకలక్ష్మిల కుమార్తె జస్మిత కి ఓణీల కార్యక్రమానికి హాజరై చిన్నారి ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఏం పెల్లి సమ్మయ్య, జిల్లా కార్యదర్శి మాసిరెడ్డి వెంకటరెడ్డి, సయ్యద్ హుస్సేన్, ఇందారపు లక్ష్మణ్, గంగినేని శేషగిరి, గుమ్మల మల్లికార్జున్, బసరుకాని నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశం



**ప్రజాపక్షం/వెల్గటూర్:**జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామంలోని నేతకాని కుల సంఘ భవనంలో ఆదివారం సంఘ సభ్యులతో ఆత్మీయ సర్వసభ్య సమావేశా న్ని నూతన పాలక మండలి ఆధ్వర్యంలో నిర్వహించారు. నేతకాని సంఘం పెద్ద మునుషులు, సభ్యులు మహిళలు అ ందరు కలిసి సంఘ అంతర్గత సమస్యలు, సంఘం అభివృద్ధికై అందరు ఏకతాటిపై ఉంటూ నియమ నిబంధనలకు అనుకూలంగా , కట్టుబడి ఉండాలని నిర్ణయం తీసుకోన్నారు. అనంతరం అధ్యక్ష , ఉపాధ్యక్షులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ అధ్యక్షులు మోతే సత్యం, ఉపాధ్యక్షులు దర్శనాల నరేష్, యువజన సంఘం అధ్యక్షులు జాడి శ్రవణ్‌కుమార్, ఉపాధ్యక్షులు చెరుకు శివమారుతి, ప్ర ధాన కార్యదర్శి చెరుక మల్లేశం, కోశాధికారి మోతె ల క్ష్మ ణ్, సహాయ కార్యదర్శి దూట నరసింహులు, ప్రచార కా ర్యదర్శి దర్శనాల తిరుపతి, కార్యవర్గ సభ్యులు దూట స త్యం, కార్యవర్గ నిర్వహణ అధ్యక్షులు మంచినీళ్ల కుమారస్వామి సంఘం సర్వ సభ్యులు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం మండల అధ్యక్షులుగా జల్లారపు ప్రసాద్



**ప్రజాపక్షం/మల్హర్:** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టిఆర్పీఎస్) మల్హర్ రావు మండల అధ్యక్షులుగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన జల్లారపు ప్రసాద్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో టిఆర్పీఎస్ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ కు జిల్లా, రాష్ట్ర కార్యవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలిల ఐక్యతకు,సంఘ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర నాయకులు ముడితనపెల్లి ప్రభాకర్, కొలిపాక ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కుసుమ శ్యాం ప్రసాద్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతం అనీల్ కుమార్ పాల్గొన్నారు.

## ‘ఆల్బెండజోల్’ మాత్రల పంపిణీ కార్యక్రమం వాయిదా

**ప్రజాపక్షం/వెల్గటూర్:** జాతీయ నులిపురుగుల నివారణ కొరకు సోమవారం నిర్వహించాల్సిన అల్బెండజోల్ మాత్రల ప ంపిణీ కార్యక్రమం రద్దు చేసినట్లు, అంబారీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికా రి పల్లెర్ల లవకుమార్ తెలిపారు. వైద్య ఆ రోగ్య శాఖ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చిన్నపిల్లలు రక్తహీనత బారిన పడకుండా వేసే ఈ మాత్రల పంపిణీ కార్యక్ర మం వాయిదా వేసినట్లు తదుపరి తేదిని వై ద్య ఆరోగ్య శాఖ సూచనల మేరకు ప్రకటిస్తామని వైద్యాధికారి లవకుమార్ తెలిపా రు.

## అవినీతి ప్రభుత్వాన్ని ఓటుతో తిప్పి కొట్టారు..



**ప్రజాపక్షం/బాన్సువాడ:**ఢిల్లీ శాసన స భ ఎన్నికల్లో అవినీతి ప్రభుత్వానికి ఢి ల్లీ ప్రజలు ఓటుతో ఆప్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పి బిజెపి పార్టీని మెజార్టీతో గెలిపించిన ఢిల్లీ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు అని అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్ అ న్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ నీతి నిజాయితీతో పా లన సాగిస్తామని చె ప్పిన మాటలకు ప్రజలు నమ్మి ఓటు వే స్తే లిక్కర్ స్కాం, త దితర కుంభకోణాల్లో అవినీతికి పాల్పడి జైలు జీవితం గడిపిన వ్యక్తికి డిల్లీ ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. తె లంగాణ రాష్ట్రంలో కూడా ఢిల్లీ ప్రజలు ఇ చ్చిన స్ఫూర్తితో స్థానిక సంస్థలు, సర్పంచ్, మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధించే దిశగాప్రతిఒక్కరుకృషి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరుస్తామన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిటిసి



**ప్రజాపక్షం/మల్యాల:** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపిటిసి , బిఆర్ఎస్ పార్టీకి చె ందిన దూస వెంకన్న ఆదివారం రోజున చొప్పదండి ని యోజకవర్గం ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కా ంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకన్నను సీ నియర్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉ మ్మడి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యపు శం కర్, బట్టు విజయానంద్, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, నక్క అనిల్ తదితరులు పాల్గొన్నారు